కర్నూలు | నంద్యాల వార్త

6 డిసెంబరు 2022 మంగళవారం పేజీలు 4


# రూ.3364 కోట్లతో గురుకులాలకు మెరుగులు - మంత్రి మేరుగు నాగార్జున

**: గురుకులాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన మంత్రి**



**కర్నూలు, డిసెంబర్, 05, ప్రభాతవార్త :** ఎస్సీ గురుకులాలు హాస్టళ్లతో పాటుగా ఎస్టీ, బీసీ, మైనార్టీకి చెందిన విద్యా సంస్థలకు నాడు-నేడు పథకంలో భాగంగా మరమ్మత్తులు చేసి మెరుగులు దిద్దడానికి ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి రూ.3364 కోట్లను మంజూరు చేసారని రాష్ట్ర సాంఘిక సంక్షేమశాఖ మంత్రి మేరుగు నాగార్జున వెల్లడించారు. సాంఘిక సంక్షేమశాఖ నోడల్ ఏజెన్సీగా మూడు దశల్లో మొత్తం 3013 హాస్టళ్లకు ఈ పథకంలో భాగంగా మెరుగులు దిద్దనున్నామని వివరించారు. కర్నూలు జిల్లా పర్యటనలో భాగంగా సోమవారం దిన్నెదేవరపాడులోని ఎస్సీ బాలికల గురుకుల పాఠశాలను మంత్రి నాగార్జున ఆకస్మిక తనిఖీ చేసారు. గురుకులంలోని అన్ని విభాగాలను పరిశీలించడంతో పాటుగా విద్యార్థినిలు, సిబ్బందితో కూడా మాట్లాడి అక్కడ ఉన్న సమస్యలను గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ఎస్సీ విద్యార్థులపై రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డికి అవాజ్యమైన ప్రేమ ఉందని, విద్యార్థుల సమస్యల పరిష్కారానికి కూడా ఆయన ప్రాధాన్యత ఇస్తున్నారని చెప్పారు. ఈ కారణంగానే సాంఘిక సంక్షేమశాఖకు చెందిన గురుకులాలు, హాస్టళ్ల భవనాలను కూడా నాడు-నేడు పథకంలో చేర్చారని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 1015 ఎస్సీ హాస్టళ్లు ఉండగా వాటిలో 500 హాస్టళ్ల భవనాలను నాడు-నేడు తొలివిడతలో చేపడుతున్నామన్నారు. అలాగే 189 ఎస్సీ గురుకులాలకు గాను 173 భవనాలను కూడా తొలివిడతలో చేర్చడం జరిగిందని వివరించారు.ఎస్సీ గురుకులాల్లో తగిన భవన వసతులు లేని గురుకులాలన్నింటికీ అవసరమైన కొత్త భవనాలను మంజూరు చేయించడానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. తక్కువ ఫలితాలు రావడానికి కారణమైన టీచర్లపై చర్యలు తీసుకుంటామని, మంచి ఫలితాలను సాధించిన సబ్జెక్ట్ టీచర్లకు ప్రోత్సాహక బహుమతులు కూడా ఇస్తామని మంత్రి నాగార్జున వెల్లడించారు.



- 'రాయలసీమ గర్జనలో న్యాయరాజధాని కోసం.. కదం తొక్కిన ప్రజలు
- పలు జిల్లాల నుంచి తరలి వచ్చిన నేతలు
- సీఎం జగన్ న్యాయం చేస్తారన్న.. అధికారపార్టీ నేతలు
- ప్రశాంతంగా జరిగిన సభ









# గర్జించిన.. సీమ నేతలు..!

రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలకు సమన్యాయం చేయాలన్నదే సీఎం జగన్ లక్ష్యమని మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి చెప్పారు. సమ న్యాయం - సమ పాలన ముఖ్యమంత్రి విధానమని స్పష్టం చేసారు. కర్నూలు వేదికగా న్యాయ రాజధాని డిమాండ్ తో జేపీసీ గర్జన నిర్వహించింది. సోమవారం ఉదయం 10 గంటలకు ఎస్టీబీసీ కళాశాల మైదానంలో ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభకు ప్రజలు భారీగా తరలివచ్చారు. శ్రీబాగ్ ఒప్పంద ప్రకారం కర్నూలులో హైకోర్టు ఏర్పాటు చేయాలంటూ మంత్రులు పెద్దిరెడ్డి, బుగ్గన, అంజాద్ బాషా, జయరాం, ఉషశ్రీచరణ్, ఎమ్మెల్యేలు శ్రీకాంత్‌రెడ్డి, అనంత వెంకటరామిరెడ్డి, కేతిరెడ్డి పెద్దారెడ్డిలతో పాటు ఎమ్మెల్సీ ఇక్బాల్ తదితరులు మద్దతు తెలిపారు. ఆరు దశాబ్దాలుగా ఇచ్చిన మాటను నెరవేర్చడాన్ని పాలకులు నిర్లక్ష్యం చేసినా, 2020లో సీఎం వైయస్ జగన్ మోహన్ రెడ్డి ప్రజల అభీష్టం మేరకు జీఎన్ రావు కమిటీ నివేదిక ఆధారంగా కర్నూలులో హైకోర్టు ఏర్పాటుకు సంకల్పించినందుకు జెపిసి అధ్యక్షుడు విజయ్ కుమార్ రెడ్డి హర్షం వ్యక్తం చేసారు. కర్నూల్ లో హైకోర్టు పెట్టడానికి నీకు ఇష్టం ఉందా లేదా చంద్రబాబు అని మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ బహిరంగంగా ప్రశ్నించారు. శతాబ్దాల నుంచి కరువు కాటకాలను ఎదుర్కొన్న ప్రాంతం రాయలసీమని మంత్రి బుగ్గన అన్నారు.

కర్నూలు, ప్రభాతవార్త :


• వివరాలు 2లో


# స్పందనపై నిర్లక్ష్యం..!

- ముగ్గురు మినహా హాజరు కానీ అధికారులు
- సంతకాలు చేసి వెళ్లిపోయిన మరి కొంతమంది
- ఉన్నతాధికారుల ఆదేశాలు బేఖాతారు చేస్తున్న వైనం





**కొలిమిగుండ్ల, డిసెంబరు 5, ప్రభాతవార్త** ప్రభుత్వం, జిల్లా ఉన్నతాధికారులు ప్రతి సోమవారం 'స్పందన..' కార్యక్రమానికి అత్యంత ప్రాధాన్యతనిస్తూ పని చేస్తున్నారు. కింది స్థాయి అధికారులు సైతం అంతే బాధ్యతతో వ్యవహరించాలని నిత్యం సూచిస్తున్నారు. అయితే మండల స్థాయి అధికారులకు మాత్రం ఉన్నతాధికారులంటే లెక్క లేదు .. ప్రజలంటే గౌరం లేదు .. విధుల పట్ల బాధ్యత లేదు .. అన్న రీతిలో ప్రవర్తిస్తున్నారు. స్పందన పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవంటూ ఓ వైపు జిల్లా కలెక్టర్, ఉన్నతాధికారులు హెచ్చరిస్తున్నా వారిలో ఇసుమంతయినా మార్పు కానరావడం లేదు. దీనికి నిలువెత్తు నిదర్శనం మండలకేంద్రమైన కొలిమిగుండ్ల తహశీల్దార్ కార్యాలయంలో సోమవారం జరిగిన స్పందన కార్యక్రమం. మధ్యాహ్నం 12.45గంటలకు స్పందన కార్యక్రమంలో కేవలం ముగ్గురు అధికారులు మాత్రమే సమావేశంలో కూర్చున్నారు. తహశీల్దార్ ధోనీఆల్‌ఫ్రైడ్, పశు వైద్యాధికారిణి పద్మావతి, ఎంపిడిఒ కార్యాలయం సీనియర్ అసిస్టెంట్ మినహా ఏఒక్క అధికారి స్పందనలో లేక పోవడం గమనార్హం. కాగా మరో ముగ్గురు అధికారులు రికార్డులో సంతకం చేసి, అప్పటికే వెళ్లి పోయారు. మొత్తం 6మంది మండల స్థాయి అధికారులు మాత్రమే కార్యక్రమంలో పాల్గొన్నట్లు రికార్డులో సంతకాలు చేశారు. స్పందన కార్యక్రమంలో సుమారు 13శాఖల మండల స్థాయి అధికారులు పాల్గొనాల్సి వుంది. మరోవైపు మండల స్థాయి అధికారులు అందరూ స్పందన కార్యక్రమానికి తప్పనిసరిగా హాజరు కావాలన్న నిభంధన వున్నా ఏఒక్క అధికారి నిభంధనలు పాటించక పోవడం తీవ్ర విమర్శలకు తావిస్తోంది. ఉన్నతాధికారులు సైతం స్పందనలో స్వయంగా పాల్గొంటూ, పాలనపై ప్రజలకు నమ్మకం కలిస్తోంటే కొలిమిగుండ్ల మండల స్థాయి అధికారుల ప్రవర్తన మాత్రం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. స్పందన కార్యక్రమం పట్ల అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుండటంతో, ప్రజలు అర్జీలు సమర్పించినా లాభం లేదన్న అభిప్రాయానికి వచ్చారు. దీంతో స్పందన కార్యాలయానికి వచ్చిన ఉపయోగం లేదన్న విమర్శలు వ్యక్తమవుతున్నాయి. కొందరు బాధితులు సమస్య వుంటే సుదీర్ఘ ప్రయాణం చేసి జిల్లా కార్యాలయానికి తరలి వెళతుండగా, వెళ్లలేని వారు తమ పరిస్థితి ఇంతేనని సరిపెట్టుకుంటున్నారు. ఉన్నతాధికారులు అత్యంత ప్రతిష్టాత్మకంగా భావించే స్పందన కార్యక్రమంపైనే కొలిమిగుండ్ల మండల అధికారుల తీరు ఇలా వుంటే, ఇక ప్రజలకు అందించే పాలనపై ఎంత నిర్లక్ష్యంగా వ్యవహరిస్తారో అర్థం చేసుకోవచ్చు అంటూ పలువురు విమర్శిస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు చర్యలు తీసుకొని కొలిమిగుండ్ల మండల అధికారులపై చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

# ప్రభుత్వ అభివృద్ధి పనుల్లో వేగం పెంచాలి : జిల్లా కలెక్టర్ పి.కోటేశ్వర రావు



**కర్నూలు, డిసెంబరు, 05, ప్రభాతవార్త :** ప్రభుత్వ అభివృద్ధి పనుల్లో వేగవంతంగా పురోగతి సాధించేలా మండల స్థాయి అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ పి.కోటేశ్వర రావు ఆదేశించారు. వివిధ ప్రభుత్వ పథకాల అమలు పై అన్ని శాఖల జిల్లా అధికారులు మరియు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మండల స్థాయి అధికారులను జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ హౌసింగ్ కు సంబంధించి ఇంకా మొదలు కానీ ఇళ్లను వివిధ దశల్లో పురోగతి సాధించిన పత్తికొండ, ఆస్పరి, గూడూరు మండలాల సంబంధిత అధికారుల జిల్లా కలెక్టర్ అభినందించారు. ఇదే స్ఫూర్తితో పెండింగ్ ఉన్న మండలాలు కూడా పురోగతి సాధించేలా కృషి చేయాలన్నారు. వివిధ దశల్లో ఇంకా పురోగతి చూపని హౌసింగ్ ఏఈల నుండి వివరణ తీసుకోవాల్సిందిగా హౌసింగ్ పిడిని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. మండల స్థాయి అధికారులు నిత్యం లేఅవుట్ల వారీగా సమీక్షించడం ద్వారా పనుల్లో పురోగతి సాధిస్తామన్నారు. పురోగతి తక్కువగా ఉన్న మండలాల్లో హౌసింగ్ పిడి పర్యటించి పనులు పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. ముఖ్యంగా మండలాల్లో మొదలు కానీ ఇంటి నిర్మాణాలు ఉండకూడదని, వివిధ దశల్లో ఉన్న ఇంటి నిర్మాణాలను సామూహిక గృహ ప్రవేశాలకు సిద్ధం చేయాలన్నారు. పిఎం గ్రామీణ్ కు సంబంధించి ఎంపిడిఓలు మరియు ఇంజినీరింగ్ అసిస్టెంట్లు సమన్వయంతో పూర్తి చేయించాలన్నారు. మండల విద్యాధికారులు నిత్యం పాఠశాలలో అమలు చేస్తున్న జగనన్న గోరు ముద్ద కార్యక్రమాన్ని పర్యవేక్షించి అందుకు సంబంధించిన నివేదికలను తెప్పించుకోవాలని డిఈఓను ఆదేశించారు.గ్రామ సచివాలయల సర్వీసులకు సంబంధించి తక్కువ పురోగతి సాధించిన వారు పురోగతి సాధించేలా చర్యలు తీసుకోవాలన్నారు. టెస్టిమోనియల్స్ కు సంబంధించి 100% శాతం అన్ని సచివాలయాలకు సంబంధించి పూర్తి చేశామన్నారు.ఈ సమీక్ష సమావేశంలో పాల్గొన్న జెడ్పీ సీఈఓ నాసర రెడ్డి, హౌసింగ్ పిడి వెంకట నారాయణ, సిపిఓ అప్పల కొండ, ఎస్ఎస్ఏ పిఓ వేణుగోపాల్, డిఈఓ రంగా రెడ్డి, డిపిఓ నాగరాజు నాయుడు, డ్వామా పిడి అమర్నాథ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సీమ గర్జన కాదు.. సిఎం దగ్గర ఎమ్మెల్యేలు గర్జించాలి

**- ఇదేం ఖర్మ వైసీపీ పాలనలో ప్రజల అగచాట్లు : మాజీ మంత్రి,మాజీ ఎమ్మెల్యే**



**నంద్యాల, డిసెంబరు 5, ప్రభాతవార్త:** వైసీపీ పాలనలో ఏ ఒక్క ప్రజానీకం సుఖంగా లేరని వారు పెట్టె శాపనర్థాలకు వైసీపీ ప్రభుత్వం గంగలో కలిసిపోతుందని ఎమ్మెల్యేలు సీమగర్జన చేయడం కాదని సిఎం దగ్గర గర్జించాలని మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డి, మాజీ మంత్రి ఫరూక్‌లు పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీ అదిష్టానం పిలుపుమేరకు రాష్టవ్యాప్తంగా నిర్వహిస్తున్న ఇదేం ఖర్మ రాష్ట్రానికి అనే కార్యక్రమంలో భాగంగా పట్టణంలో 7వ వార్డులో నిర్వహించారు. వార్డు ప్రజలు కార్యకర్తలు వారికి ఘనస్వాగతం పలికారు. వీరివురు ఇంటింటికి తిరిగి ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు.ఈప్రభుత్వం అధికారంలోకి వచ్చాక తీసుకున్న ప్రజావ్యతిరేక నిర్ణయాలు కరపత్రాలను ప్రజలకు అందించారు. వారు మాట్లాడుతూ వైసీపీ నేతల వ్యవహారం చుస్తే తుగ్లక్ గుర్తుకువస్తున్నారన్నారు. సీమ గర్జన పేరుతో హడావిడి ఏవరిమీద అని వారు ప్రశ్నించారు. ఢిల్లీ ప్రభుత్వం తరుపున వాదిస్తున్న లాయరు హైకోర్టును అమరావతిలో ఉంచుతామని చెబుతూ మరో వైపు కర్నూలు న్యాయరాజధాని పెట్టాలని గర్జన పేరుతో ప్రజలను వంచించడం కాదా అని ప్రశ్నించారు. మూడున్నర సంవత్సరాల్లో కోర్టు కేసులు, విధ్వంసం, కక్షసాధింపు, బూతుల పర్వం తప్పితే ప్రజాసమస్యల గురించి ఈప్రభుత్వం పట్టించుకోలేదన్నారు. నంద్యాల ఎమ్మెల్యే నియోజకవర్గ సమస్యలు ఏనాడు పట్టించుకోకుండా ప్రతిపక్ష నేతలను విమర్శిస్తు జగన్ దగ్గర ప్రభావం కోసం పనిచేస్తున్నారని ఆరోపించారు. ఎన్ని జిమ్మికులు చేస్తారో చేసుకొండి మరో ఏడాదిన్నరలో ప్రజలు వైసీపీ ప్రభుత్వానికి చరమ గీతం పాడడం ఖాయమన్నారు. 2024 ఎన్నికల్లో టిడిపి పార్టీ అధికారంలోకి తేచ్చేందుకు కార్యకర్తలు, నాయకులు కష్టపడి పనిచేయాలని సూచించారు. కార్యక్రమంలో ఇన్‌చార్జీ మస్తాన్, అదినారాయణ, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# స్పందనకు వచ్చే ఫిర్యాదులు రిపిట్ కాకూడదు

**- స్పందనకు 64 ఫిర్యాదులు : ఎస్పీ**



**నంద్యాల క్రైం, డిసెంబరు 5, ప్రభాతవార్త:** చట్టపరిధిలో చట్టపరంగా ఉన్న సమస్యలను తక్షణమే పరిష్కారం చూపాలని మళ్లి స్పందనకు ఫిర్యాదులు రిపిట్ కాకుండా చర్యలు గైకొనాలని జిల్లా ఎస్పీ రఘువీర్‌రెడ్డి తెలిపారు. సోమవారం జరిగిన పోలీస్ స్పందనకు 64 ఫిర్యాదులు అందాయని ఎస్పీ పేర్కొన్నారు. జిల్లా కేంద్రమైన ఎస్పీ కార్యాలయంలో అడిషనల్ ఎస్పీ రమణ, నంద్యాల టౌన్ డిఎస్పీ మహేశ్వర్‌రెడ్డితో కలిసి పోలీస్ స్పందన కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లా నలుమూలల నుంచి స్పందనకు వచ్చిన ఫిర్యాదుదారుల సమస్యలను ఆయన అడిగి తెలుసుకున్నారు. చట్టపరిధిలో ఉన్న సమస్యలపై ఎస్పీ స్వయంగా అయా పోలీస్ పరిధిలోని అధికారులతో మాట్లాడారు. సమస్యలను తక్షణమే పరిస్కరించాలని అదేశాలు జారీచేశారు. స్పందనకు వచ్చిన ఫిరా ్యదులు సివిల్ తగాదాలు, అన్నదమ్ముల మధ్య అస్తితగాదాలు, కుటుంబ కలహాలు ఎక్కువగా ఉన్నాయి. నంద్యాల సాయిబాబానగర్‌లో నివాసం ఉంటున్న కశెట్టి రమేష్‌బాబు, కశెట్టి విజయ్‌వెంకటేష్‌లు పాణ్యం మండలం గోపవరంకు చెందిన రాజశేఖర్ మరికొంతమందిని బ్యాంకులలో, పోలీస్‌శాఖలో, మెడికల్ విభాగాల్లో ఉద్యోగాలు ఇప్పిస్తామని నమ్మించి రూ.7.15 లక్షలు తీసుకున్నారు. ఉద్యోగాలు ఇప్పించక విసుగుచెందిన బాధితులు డబ్బులు తిరిగి ఇవ్వమని అడగగా మరి మమ్ములనే బెదిరింపులకు గురిచేస్తున్నారని రాజశేఖర్ ఎస్పీకి ఫిర్యాదు చేశారు. ఫిర్యాదులు తీసుకున్న చర్యలపై ఎప్పటికప్పుడు జిల్లా ఎస్పీ కార్యాలయానికి తెలియజేయాలని ఎస్పీ తెలిపారు. ఈకార్యక్రమంలో దిశ ఎస్ఐ కల్ప, సిబ్బంది ఉన్నారు.

# రాయలసీమ డిక్లరేషన్‌కు బిజెపి కట్టుబడి ఉంది

**- మాజీ రాజ్యసభ సభ్యులు టిజీ వెంకటేష్**



**కర్నూలు,డిసెంబరు 5,ప్రభాతవార్త బ్యూరో :** రాయలసీమ డిక్లరేషన్‌కు కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ కట్టుబడి ఉందని రాజ్యసభ మాజీ సభ్యులు టిజీ వెంకటేష్ అన్నారు. కర్నూలులో హైకోర్టు ఏర్పాటు చేయాలనే డిమాండ్‌తో రాయలసీమ గర్జన పేరిట కర్నూలులో వైసిపి సోమవారం నిర్వహించిన గర్జన సభ నేపథ్యంలో టిజీ స్పందించారు. హైకోర్టు ఏర్పాటుకు బిజెపి సంపూర్ణ మద్దతు ఉందని తెలిపారు. కేంద్రప్రభుత్వం విడుదల చేసిన నిధులు ఏపిలో ఏ మాత్రం ఖర్చు చేశారో వివరిస్తూ రాష్ట్ర ప్రభుత్వం శ్వేతపత్రం విడుదల చేయాలని టిజి వెంకటేష్ డిమాండ్ చేశారు. రాయలసీమ హక్కుల ఐక్యవేదిక కూడా కర్నూలుకు హైకోర్టు ఇవ్వాలనే డిమాండ్‌ను గత 20ఏళ్లుగా చేస్తుందని టిజి స్పష్టత ఇచ్చారు. కాబట్టి న్యాయరాజధాని ఏర్పాటు చేసే విషయంలో రాజకీయాలు చేయకుండ త్వరితగతిన హైకోర్టు తరలింపు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.




# విద్యుత్ చౌర్యం..!

- చౌర్యానికి వంతపాడుతున్న సిబ్బంది
- సిబ్బంది మాముళ్ల మత్తులో ములుగుతున్న వైనం




**దొర్నిపాడు,డిసెంబర్5,ప్రభాతవార్త:** కంచె చేను మేస్తే పైరుకు రక్షణ కరువు అన్న చందంగా మారిన విద్యుత్ చౌర్యం మాముళ్ల మత్తులో ములుగుతున్న సిబ్బంది విదు ్యత్ చౌర్యం చేస్తున్న వినియోగదారులకు సహకరిస్తున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి. వివరాల్లోకి వెళితే .. మండల పరిధిలో ఉన్న గ్రామాలలో ఉన్నటువంటి చల్లని పానీయాలు విక్రయించే షాపు యజమా నులు,చల్లని పానీయాలు నిల్వ ఉంచే సద్దిపెట్టెలకు విద్యుత్ మీటర్లతో సంబంధంలేకుండా డైరెక్ట్‌గా లైన్ నుండి కనెక్షన్ ఇచ్చి విద్యుత్ చౌర్యానికి పాల్పడుతున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి.

## వైసీపీ రాయలసీమ గర్జన చుస్తే
# పులిని చూసి నక్క వాత


సమావేశంలో మాట్లాడుతున్న టిడిపి నాయకులు

**కర్నూలు న్యూసిటీ, డిసెంబరు 5, ప్రభాతవార్త:** కర్నూలు నగరంలో ఎస్టీబిసి కళాశాల మైదానంలో జరిగిన వైసీపీ రాయల సీమ గర్జనను చూస్తే పులిని చూసి నక్కవాత పెట్టుకున్నట్లు ఉందని తెలుగుదేశం పార్టీ కర్నూలు, నంద్యాల పార్లమెంటు అధ్యక్షులు సోమిశెట్టి వెంకటేశ్వర్లు, గౌరువెంకటరెడ్డిలు యద్దేవా చేశారు. సోమవారం టిడిపి పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసి విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ గత నెల 16,17,18 తేదిల్లో టిడిపి పార్టీ జాతీయ అధ్యక్షులు నారాచంద్రబాబునాయుడు జిల్లా పర్యటనలో దాదాపు 5 లక్షల మంది పాల్గొని కనివిని ఎరగని రీతిలో విజయవంతం చేశారు. రాత్రి సమయాల్లో కూడ వారి రాకకోసం ఎదురుచూసి వారికి పూలవర్షం కురిపిస్తు స్వాగతం పలికారు. ఇది తెసుకున్న ముఖ్యమంత్రి జగన్ తనపార్టీ వారిని రెచ్చగొట్టి డమ్మీ జేఏసి పేరుతో కొంతమంది వైసీపీ లాయర్లను ఉసికోల్పి విద్యార్థి జేఏసి అంటూ చంద్రబాబు పర్యటనను అడ్డుకునేందుకు ప్రయత్నించి ఘోరం విఫలమయ్యారు. కర్నూలుకు హైకోర్టు తెస్తామంటున్న జగన్ మోసపూరిత మాటలు సాక్షాత్తు సుప్రీంకోర్టు చేసిన వ్యాఖ్యాలతో బయటపడింది. అమరావతిలోనే హైకోర్టు ఉంటుందని ప్రభుత్వం తరుపున న్యాయవాది సుప్రీంకోర్టులో చెప్పడాన్ని బట్టి జగన్ అడుతున్నది ప్రజలను మభ్యపెట్టె నాటకమని తెలిపారు. పార్టీ నాయకులు నంద్యాల నాగేంద్రకుమార్, సోమిశెట్టి పవన్, ప్రభాకర్‌యా దవ్, సంజీవలక్ష్మీ, సత్రం రామకృష్ణుడు, హనుమంతరావు చౌదరి, పెరుగు పురుశోత్తమ్‌రెడ్డి, పి చిన్నమారెన్న పాల్గొనా న్నరు.

## ఫ్యాన్‌కు ఉరివేసుకొని
## బిటెక్ విద్యార్థి అత్మహత్య



**నంద్యాల, డిసెంబరు 5, ప్రభాతవార్త:** విద్యార్థి షెక్ అబ్దుల్లా (22) పట్టణశివారులో ఒక ఇంజనీరింగ్ కళాశాలలో బిటెక్ రెండవ సంవత్సరం విద్యను అభ్యసిస్తున్నారు. ఏమికష్టం వచ్చిందో ఏమో గానీ తన సోమవారం ఇంట్లోనే ఫ్యాన్‌కు ఉరివేసుకొని అత్మహత్యకు పాల్పడ్డారు. నంద్యాల త్రీటౌన్ పోలీసుల వివరాల మేరకు ఇలా ఉన్నాయి. అనిఫ్‌నగర్‌కు చెందిన బాష బంగారుషాపులో వర్కురు అతని కుమారుడు నంద్యాల శివారులోని ఓ ప్రైవేట్ ఇంజనీరింగ్ కళాశాలలో బిటెక్ చదువుతున్నాడు. కళాశాలకు వెళ్లి సాయంత్రం 6.30 గంటలకు ఇంటికి వచ్చాడు. తల్లిదండ్రులు 7గంటల సమయంలో అవసరనిమిత్తం బజారుకు వెళ్లారు. తిరిగి 8గంటలకు తల్లిదండ్రుల ఇంటికి వచ్చి చూడగా కుమారుడు ఫ్యాన్‌కు వెలాడుతున్న దృశ్యాన్ని చూసి అందోళనకు గురై బోరున విలపించారు. విషయాన్ని తెలుసుకున్న నంద్యాల త్రీటౌన్ పోలీసులు హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకొని అత్మహత్యకు గల కారణాలను తల్లిదండ్రులను అడిగి తెలుసుకొని ఈమేరకు కేసు నవమోదు చేసుకొని దర్యాప్తు చేపడుతున్నారు.

## మండల వ్యవసాయాధికారిగా ఆనంద్


భాద్యతలు చేపడుతున్న ఆనంద్ లోకదళ్

**చిప్పగిరి, డిసెంబరు 5, ప్రభాతవార్త :** చిప్పగిరి మండల వ్యవసాయ అధికారిగా సోమవారం ఆనంద్ లోకదళ్ భాద్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డిప్యూటేషన్‌పై చిత్తూరు జిల్లా నుంచి చిప్పగిరికి బదిలీపై వచ్చానన్నారు. రైతులకు అందుబాటులో ఉంటూ రైతులకు ఎటువంటి సమస్య వచ్చిన వెంటేనే పరిష్కరించుటకు ప్రయత్నం చేస్తానన్నారు. రబీలో పంటలు వేసుకున్న ప్రతిఒక్క రైతు కూడా రైతు భరోసా కేంద్రాల అధికారులను సంప్రదించి ఈకెవైసి తప్పనిసరిగా చేయించుకోవాలన్నారు. ప్రభుత్వం అందించే ఏ సహాయమైన ఈకెవైసి చేయించుకున్న రైతులకు లబ్ది చేకూరుతుందన్నారు. రైతులు ఎవ్వరు కూడా అజాగ్రత్తగా ఈకెవైసి యాప్‌లో పేర్లు నమోదు చేసుకోవాలని రైతులకు కోరారు.

5 కోడుమూరు 1 జెపిజి

## వైభవంగా సాగిన
## ధ్వజ స్థంభన ప్రతిష్ట వేడుకలు

**కోడుమూరు, డిసెంబర్ 5 , ( ప్రభాతవార్త ) :** కోడుమూరు పట్టణంలో పురాతన దేవాలయాల్లో ఒకటైన గుంత రామలింగేశ్వర స్వామి ఆలయంలో సోమవారం జరిగిన ధ్వజ స్థంభనతో పాటు ఊరి బొడ్డు రాయి ప్రతిష్ట వేడుకలు వైభవంగా జరిగాయి. ఈ ప్రతిష్ట కార్యక్రమాలు ఈ నెల 3వ తేది నుంచి ప్రారంభమయ్యాయి. 5వ తేదిన ప్రతిష్ట కార్యక్రమాలు ఎంతో శాస్త్రోత్తక్తంగా, వేద మంత్రోత్సా హరణల మధ్య పండితులు, పురోహితులు గుండయ్యస్వామి, ఆంజనేయస్వామి, సుధాకర్‌శర్మ, రంగస్వామిల సారధ్యంలో అంగరంగ వైభవంగా, కన్నుల పండుగులా ప్రతిష్ట కార్యక్రమాలను నిర్వహించగా గ్రామ పురోహితులు సత్యనారాయణశర్మ, బీచ్‌పల్లి ఆంజినేయస్వామి సన్నిధి పురోహితులు అనిల్‌శర్మ, రవిశర్మ, రంగస్వామిలు పూజా కార్యక్రమాలను నిర్వహించారు. మహిళలు సాంప్రదాయ పద్దతులతో వడి బియ్యం పోసుకొని స్వామి సన్నిధికి వచ్చి ఎంతో భక్తితో పూజలను గావించారు. స్వామి సన్నిధిలో ప్రతిష్ట ఏర్పాటుకు దాతలు గతంలో కోడుమూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు ప్రధానోపాద్యాయునిగా పనిచేసిన పుల్లయ్య శర్మ సంతానికి చెందిన విశ్వం, మాధవ శర్మలు ముందుకు వచ్చారు. అలాగే వూరి గ్రామ బొడ్డు రాయి స్థాపన ఏర్పాటుకు పట్టణానికి చెందిన కె.యి విజయగౌడ్ సహకరించారు. ధ్వజ స్థంభన ప్రతిష్టకు కర్నూలుకు చెందిన బ్రాహ్మణ సేవా సమితి సమాఖ్య సభ్యులు సండే చంద్రశేఖర శర్మ, కోడుమూరు ఎస్ ఐ విష్ణునారాయణ దంపతులు, ముడుములగుర్తి సీనియర్ రాజకీయ నాయకులు ఎం.విష్ణువర్ధన్‌రెడ్డి హజరై ఆలయంలో విశేషంగా పూజలు చేశారు. ఈ వేడుకలను తిలకించేందుకు పట్టణ ప్రజలు అధిక సంఖ్యలో తరలివచ్చి భక్తి శ్రద్దలతో పూజలు గావించారు. అనంతరం రామలింగేశ్వర స్వామి ఆలయ భక్త బృందం వారు ఇక్కడకు వచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.



## ఒకరి అధార్‌కార్డుపై మరోకరు ఇళ్ళ మంజూరు

### -అధికారుల నిర్లక్ష్య వైఖరికి ప్రతీక - కలెక్టరు ఆగ్రహం

**నంద్యాల, డిసెంబరు 5, ప్రభాతవార్త:** స్పందన సమస్యలను క్షేత్రస్థాయిలో పరిష్కరించి శాశ్వతంగా లబ్దిదారుల స్పందన విజ్ఞప్తిలపై పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టరు డా.మనజీర్ జిలాని సామూన్ అధికారులను ఆదేశించారు. సోమవారం వైయస్ఆర్ సెంటనరీ హాల్‌లో స్పందన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ ఫిర్యాదులను గడువులోగ నాణ్యతతో పరిష్కరించాలన్నారు. క్షేత్రస్థాయి పోటీలను స్పందన పోర్టల్‌లో అప్‌లోడ్ చేయాలని ఆదేశించారు. ఒకరి అధార్‌కార్డుపై మరోక వ్యక్తి అధార్‌నంబరు తీసుకున్నారని అందుచేత తనకు ఇళ్ళు మంజూరు కాలేదన్నారు. దీనిపై కలెక్టరు సమగ్ర విచారణ చేపట్టాలని అధికారులను అదేశించారు. వార్తపత్రికల్లో ప్రతిరోజు వచ్చే ప్రతికూల వార్తలపై వెంటనే స్పందించి ఏరోజుకారోజు యాక్షన్ టెకెన్ రిపోర్టులతో పాటు రిజాయిండర్లు పంపాలని అన్నిశాఖల్లో కోర్టుకేసులకు, కంట్మెంట్ కేసులకు కౌంటర్‌ఫైల్ చేయడంతోపాటు మధ్యంతర తుది ఉత్తర్వులను వెంటనే అమలుచేయాలని అర్డీఓలను, తహాశీల్దార్‌లను అన్నిశాఖల అధికారులను అదేశించారు. ఒక్క దరఖాస్తు బియాండ్ ఎస్ఎల్ఎలోకి వెళ్లకూడదన్నారు. ఫిర్యాదుల్లో కొన్ని బేతంచెర్ల మండల నివాసి నాగలక్ష్మీ తనకు చెవులు పూర్తిగా వినబడవని అన్‌లైన్ ఐడి జారీచేసినప్పటికి వికలాగత్వ మెడికల్ సర్టిఫికెట్ ఇవ్వలేదని ఇప్పించాలని కోరారు. గడివేముల మండలం తిరుపాడు గ్రామ నివాసి సువర్ణ తనభర్త గుండెపోటుతో మరణించారని తనకు రావాల్సిన భీమా పథకం డబ్బులు ఇంతవరకు ఏవరు ఇవ్వలేదని సచివాలయ అధికారులు సహకరించడం లేదని తనకు న్యాయం చేయమని కోరారు. శిరివెళ్ల మండల నివాసి మాబువుశేన్ తన అధార్‌కార్డుపై వేరే ఇతర వ్యక్తి అధార్‌నంబరు తీసుకున్నందున తనకు ఇళ్లు మంజూరు కాలేదని న్యాయం చేయాలని కోరారు. జిల్లా నలుమూలల నుంచి 215 మంది అర్జీదారులు తమ సమస్యలపై దరఖాస్తులు తీసుకున్నారు. వీటన్నింటిపై కలెక్టరు ఎండార్స్ చేస్తు సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. డిఆర్వో పుల్లయ్య, అన్నిశాఖల అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.


స్పందనలో ఫిర్యాదులను స్వీకరిస్తున్న జిల్లా కలెక్టరు

# చెంచుల దుఖాణాలను ప్రారంబించిన ఈఓ లవన్న

**శ్రీశైలంప్రాజెక్టు, డిసెంబర్05, ప్రభాతవార్త :** శ్రీగిరిక్షేత్రంలో లలితాంబిక వాణిజ్యసముదాయంలో 12 మంది చెంచులు వ్యాపార నిర్వహణను గావించుకుంటున్న క్రమంలో దుఖాణాలను సోమవారంనాడు శ్రీశైలందేవస్థానం ఈఓ ఎస్.లవన్న రిబ్బన్ కట్ చేసి ప్రారంబించారు. ఈ సందర్భంగా ఈఓ ఎస్.లవన్న మాట్లడుతూ చెంచు గిరిజనులు కూడా వ్యాపార రంగంలో అడుగు ముందుకు వెయడం శుభపరిణామం అన్నారు. క్షేత్రపరిదిలో చెంచులందరు ఆర్థికాభివృద్దితో ఇంకా మంచి దశగా ఎదగాలని పేర్కన్నారు. ఈక్రమంలోనే వారికి దేవస్థానం తరుపున వారికి తోడ్పాటునందిస్తుందని వ్యాక్యనించారు. నూతనంగా వ్యాపారంను ప్రారంబించిన పలువురు చెంచులను అబినందించారు. వారి దుఖాణాల్లో ఈఓ పలు రకాల వస్తువులను కోనుగోలు చేసారు. ఈ కార్యక్రమానికి హాజరైన దేవస్థానం అదికారులను కర్నూలు జిల్లా మాజి విజిలేన్స్ మానటరింగ్ కమిటి సభ్యులు, చెంచులక్ష్మి సోసైటి వ్యవస్థాపకులు బలమూరు పరమేశ్వర్, కుదుముల మూగేన్నలు శాలువలతో సత్కరించి మిఠాయిలను అందజేసారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ఈఈ రామకృష్ణ, సహయకార్యనిర్వహణా దికారి శ్రీనివాసరెడ్డి, శ్రీశైలంప్రభ సంపాదకులు డాక్టర్ అనిల్‌కుమార్, ప్రజాసంబంధాల అదికారి టి.శ్రీనివాసరావు, డిఈఈ నరసింహరెడ్డి, పర్యవేక్షకులు అయ్యన్న తదితరులు పాల్గోన్నారు.


దుఖాణల వద్ద రిబ్బన్ కట్ చేస్తున్న ఈఓ లవన్న

## 7 మందికి విజిలెన్స్
## మానిటరింగ్ కమిటీ సభ్యుల నియామకం

### -ఉత్తర్వులు జారీచేసిన జిల్లా కలెక్టరు


అధికార ధృవపత్రాన్ని అందిస్తున్న సోషల్ వెల్ఫేర్ డిడి

**నంద్యాల విద్య, డిసెంబరు 5, ప్రభాతవార్త:** గత నాలుగు నెలలుగా విజిలెన్స్ మానిటరింగ్ సభ్యుల ఎన్నిక ప్రక్రియ కొనసాగుతూ వస్తుంది. నంద్యాల జిల్లా ఏర్పడిన తరువాత నూతనంగా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులకు సాంఘీక సంక్షేమశాఖ నోటిఫికేషన్ జారీచేసింది. ఈమేరకు జిల్లాలో 27 మంది వ్యక్తులు దరఖాస్తు చేసుకున్నారు. వీరిలో ఎమ్మెల్యేలు, ఎంపీల లేఖల సిఫారసులతో దరఖాస్తు చేసుకున్నారు. వారిపై విచారణ చేసి నేరారోపణలు లేని వ్యక్తులను ఎన్నిక చేశారు. అన్ని అర్హలతో కూడిన 7 మంది సభ్యులను విజిలెన్స్ మానిటరింగ్ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నికచేశారు. జిల్లా కలెక్టరు డా.మనజీర్‌జిలాని సామూన్ పర్యవేక్షణలో ఏర్పాటు అయిన అధికారిక కమిటీ సభ్యులైన ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డి, ఎమ్మెల్యేలు శిల్పారవిచంద్రకిశోర్‌రెడ్డి, బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి, గంగుల బిజేంద్రారెడ్డి, శిల్పా చక్రపాణిరెడ్డి, తోగూరు అర్థర్, కాటసాని రాంభూపాల్‌రెడ్డి, కాటసాని రామిరెడ్డి, ఎమ్మెల్సీలు గంగుల ప్రభాకర్‌రెడ్డి, ఇసాక్‌బాష, ఎస్పీ రఘువీర్‌రెడ్డి, డిఐపిఆర్‌ట జయరావు, సివిల్ సప్లయి డిఎం రాజునాయక్, అసిస్టెంటు ఫైర్ అధికారి ఎన్ జయన్న, మెంబరు సెక్రెటరీ అయిన సాంఘీక సంక్షేమశాఖ డిప్యూటి డైరెక్టరు ఎం చింతామణి అధ్వర్యంలో కమిటీ ద్వారా ఎన్నికను ఏకగ్రీవంగా ఎంపిక చేశారు. ఇందులో సింగారి జీవన్‌రాజ్, ఎన్ రమేష్, చిటెకెల సలోమి, సంటిగారి దీలిప్‌రాజు, మేగావత్ అశోక్‌నాయక్‌లు, ఎన్‌జిఓ తరుపున ఓ మమత, నందవరం శ్రీనివాసులను ఎంపిక చేస్తున్నట్లు కలెక్టరు ఉత్తర్వులు అర్‌సినం.ఎ7/26/2022 మేరకు ఉత్తుర్వులు జారీచేశారు. ఈమేరకు వారు నిర్వహించాల్సిన విధులను వారికి ఈనెలలో ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేసి వారికి నియమనింబధనలు తెలియజేస్తారు. జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యుల కాలపరిమితి రెండు సంవత్సరాలుగా ఉంటుంది. వీరు జిల్లాలో జరిగే ఎస్సీ, ఎస్టీ అట్రాసిటి కేసులతో పాటు అణగారిన వర్గాలపై జరుగుతున్న దాడులను ప్రభుత్వం దృష్టికి తెచ్చేందుకు వారు ఉపయోగపడతారు.

## నూతన టీడీపీ కార్యాలయాన్ని
## ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డి


ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే

**బనగానపల్లెరూరల్, డిసెంబర్5, ప్రభాతవార్త:** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు అచ్చెన్నాయుడు ఆదేశాల మేరకు ఒంగోలు పార్లమెంట్‌లోని దర్శి నియోజకవర్గం, దర్శి పట్టణంలో తెలుగు దేశం పార్టీ నూతన కార్యాలయాన్ని ఒంగోలు, నెల్లూరు పార్లమెంట్‌ల కన్వీనర్, బనగానపల్లె నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డి సోమవారం ప్రారంభించారు. అనంతరం ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి అనే కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డి ప్రతి ఇంటికి వెళ్లి ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మన రాష్ట్రం బాగుపడాలంటే మళ్లీ ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడును చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. యువతకు ఉద్యోగవకాశాలు రావాలన్నా, రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు రావాలన్నా, మహిళలకు భద్రత కల్పించా లన్నా, నిత్యావసర వస్తువుల ధరలు ప్రజలకు అందుబాటులో ఉండాలన్నా, విద్యుత్ చార్జీలు, వంటగ్యాస్ ధరలు పేద ప్రజలకు అందుబాటులో ఉండాలన్నా నారా చంద్రబాబు నాయుడికే సాధ్యమవుతుందని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. మళ్లీ ఎన్నికలు ఎప్పుడు జరిగినా కూడా తెలుగుదేశం పార్టీని అఖండ మెజార్టీతో గెలిపించాలని మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డి ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే బాబురావు, దర్శి నగర పంచాయతీ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, పట్టణ అధ్యక్షులు యాదగిరి రాజు, మండల పార్టీ అధ్యక్షులు వెంకటేశ్వర్లు, దొనకొండ మండల అధ్యక్షులు శివకోటేశ్వరరావు, ముండ్లమూరు మండల అధ్యక్షులు శ్రీనివాసరావు, తాళ్లురు మండల అధ్యక్షులు ఓబుళరెడ్డి, కురిచేడు మండల అధ్యక్షులు అన్నమయ్య, తెలుగుదేశం పార్టీ సమన్వయ కమిటీ సభ్యులు, నియోజకవర్గంలోని నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నాడు-నేడుతో పాఠశాలలకు మహార్ధశ

### - దౌల్తాపురం పాఠశాలకు రూ.12,00,850లు మంజూరు
### - కాంపౌండ్ వాల్‌కు రూ.2,39,000



**చిప్పగిరి, డిసెంబరు 5, ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలో కూడా విద్యాభోదనలతో పాటు పాఠశాల అభివృద్ధి, మరమత్తులు, భవన నిర్మాణాల కోసం, రాష్ట్ర బడ్జెట్‌లో అధిక నిధులు విద్యకు కేటాయించి నాడు-నేడుతో విద్యకు పెద్దపీత వేసిందని దౌల్తాపురం గ్రామ వైసిపి యువ నాయకుడు శేఖన్న పేర్కొన్నారు. సోమవారం వైసిపి నాయకులు శేకన్న మాట్లాడుతూ దౌల్తాపురం గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలకు నాడు-నేడు రెండవ ఫేస్ కింద రూ.12,00,850లు మంజూరైనట్లు పేర్కొన్నారు. అలాగే కాంపౌండ్ వాల్‌కు రూ.2,39,000లు మంజూరయ్యాయన్నారు. రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరాం సహకారంతో వైసిపి మండల కన్వినర్ ఆధ్వర్యంలో గ్రామంలో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. పాఠశాల హెచ్ఎం సూర్యనారాయణ, ఉపాధ్యాయుడు సీతారాముడు సహకారంతో పనులను ముమ్మరం చేసినట్లు పేర్కొన్నారు. మండలంలో దౌల్తాపురం, మారుమూల గ్రామమని తమ గ్రామానికి అన్ని మౌలిక వసతులు కల్పిస్తున్న మండల కన్వినర్ నారాయణ అన్నకు గ్రామస్తుల తరుపున కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు తెలిపారు. పాఠశాలలో నాడు-నేడు పనులు ప్రారంభమయ్యాయని త్వరలో పూర్తి చేసి అభివృద్ది అంటే ఎలా ఉంటుందో చూపిస్తామన్నారు. క్వాలిటీ ఇసుక, సిమెంటు, ఐరన్ వాడాలని నిర్వాహకులను ఆదేశించినట్లు తెలిపారు. అభివృద్ధి విషయంలో రాజీపడే ప్రసక్తే లేదన్నారు. త్వరలో గ్రామ సచివాలయం ప్రారంభోత్సవం జరుగుతుందని సచివాలయ ప్రారంభోత్సవం రాష్ట్ర మంత్రి జయరాం చేతుల మీదుగా చేపడుతున్నట్లు తెలిపారు. గ్రామ సర్పంచ్ లక్ష్మీదేవమ్మ ఆధ్వర్యంలో అభివృద్ధి లక్ష్యంగా ముందుకెళ్తున్నామని మండల అధికారులు, గ్రామస్థాయి అధికారులు, అభివృద్ధికి తోడ్పాటు అందించాలని కోరారు.

## వైసీపీ పాలనలో బీసీల
## అభివృద్ధి పురోగతి శూన్యం

### - డోన్ నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు



**బేతంచెర్ల, డిసెంబర్5, ప్రభాతవార్త:** రాష్ట్రంలో వైఎస్సార్‌సీపీ పాలన మొదలైన నాటి నుండి బీసీల అభివృద్ధి, పురోగతి శూన్యమని డోన్ నియోజకవర్గ టీడీసీ బీసీసెల్ అధ్యక్షులు ఎర్రమల నాయుడు అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా టీడీపీ చేపట్టిన కార్యక్రమంలో భాగంగా తహసీల్దార్ నరేంద్రనాథ్‌రెడ్డికి వైసీపీ పాలనలో బీసీలకు జరుగుతున్న అన్యాయం పై సోమవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 56 కార్పొరేషన్లను ఏర్పాటుచేసి ఒక్క కార్పొరేషన్‌లో కూడా సీటుకాని, నిధులుకాని కేటాయించిన పాపాన పోలేదని ప్రభుత్వం పై విమర్శలు గుప్పించారు. గత మూడున్నర సంవత్సరాలుగా కేవలం పేపర్ ప్రకటనలకే పరిమితం చేస్తూ బీసీల సంక్షేమాన్ని ప్రభుత్వం గాలికి వదిలేసిందని ఆయన అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం బీసీల అభివృద్ధికై పనిచేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ నాయకులు టైలర్ రాముడు, రామ్మూర్తి, చంద్రశేఖర్, పలువురు టీడీపీ బీసీ నాయకులు పాల్గొన్నారు.

## కంటివైద్యశాలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే



**ఎమ్మిగనూరు. డిసెంబర్05 ప్రభాతవార్త:** ఎమ్మిగనూరు పట్టణంలోని వీవర్స్‌కాలనీ శ్రీ సీతారామంజినేయ స్వామి దేవాస్థానం సమీపంలో శ్రీ వెంకటేశ్వర కంటి వైద్యశాలను డాక్టర్ ఎ నాగ వంశీ కృష్ణ ప్రారంభానికి ఏర్పటుచేశారు. ముఖ్యతిథులుగా ఎమ్మెల్యే ఎర్రకోట చేన్నకేశవరెడ్డి పాల్గొన్నారు. ముందుగా వైద్యశాలను రిబ్బన్ కట్ చేసి ప్రారంభం చేశారు. అలగే ఎమ్మెల్యే చేన్నకేశవరెడ్డినే త్రలను డాక్టర్ పరిశీలించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ అత్యధునిక పరికారలతో ఎమ్మిగనూరు పట్టణంలో కంటి వైద్యశాల ఏర్పటుచేయడం ఎంతో మంచి విషయం అని కర్నూలుకు వెళ్లి అపరేషన్లు చేసుకోవడం ఎంతో కష్టం అని ఇలా ఉండడమ వల్ల అందరికి అందుబాటులోకి వైద్యలు రావాలని కోరారు. అదేవిధంగా డాక్టర్ ఎ నాగవంశీ కృష్ణ మాట్లాడుతూ సరికోత్త టెక్నలజీతో కంటిని పరిక్షిచడం జరుగుతుందని ఇందులో ముఖ్యంగా కంటికి సూది వేయకుండా, ఒక కుట్టులేకుండా ఆపరేషన్ చేసి గంటకే వారిని డిశ్చార్జ్ చేయడం జరగుతుందన్నారు. అదేవిధంగా ఈప్రారంభానికి ముఖ్య నాయకులు మాజీ ఎమ్మెల్యే డాక్టర్ బివి జయనాగేశ్వరరెడ్డి, లింగయాత్ కార్పోరేషన్ చైర్మన్ రుద్రగౌడ్, ప్రముఖ దాక్టర్లు మాలకోండయ్య, ఈశ్వరయ్య, మనోంజ్ తదితరులు పాల్గోన్నారు.

## రైలు కింద పడి వ్యక్తి ఆత్మహత్య



**ఆదోనిలీగల్, డిశంబర్05, ప్రభాతవార్త ;** ఆదోని రైల్వే స్టేషన్ దగ్గరలోని కి.మీ. 495/38-40 వద్ద నల్లగేట్ దగ్గరలో సోమవారం తెల్లవారుజామున వై.ఆనంద్ (42) గూడ్సు రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్నట్లు రైల్వే ఎస్ఐ ఎం.రామస్వామి తెలిపారు. మృతుడు టైలర్ పని చేసుకుంటూ జీవనం సాగించేవాడని, కేన్సర్‌తో బాధపడుతున్నాడని చెప్పారు. కర్నూలు విశ్వభారతి ఆస్పత్రిలో చికిత్స చేయించినా నయంకలేదని, దీంతో జీవితంపై విరక్తి చెందిన ఆనంద్ రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్నట్లు చెప్పారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు రైల్వే ఎస్ఐ ఎం.రామస్వామి తెలిపారు.

## మా సత్తా ఏమిటో చూశారు కదా



**కోవెలకుంట్ల, డిశంబరు 5, ప్రభాతవార్త :** రాయలసీమ గర్జనలో వైసిపి సత్తా ఏమిటో చూశారు కదా రాబోవు 2024లో కూడా అదికారము మాదేనని ఉమ్మడి కర్నూలు జిల్లా మాజీ జిల్లాపరిషత్ చైర్మన్ మల్కిరెడ్డి వెంకటసుబ్బారెడ్డి అన్నారు. సోమవారము అయన మాట్లాడుతూ ఎపి ఎప్పుడు ఎన్నికలు నిర్వహించిన అదికారము తిరిగి మేము కైవశము చేసుకుంటా మని చెప్పారు. జనసేన, తెలుగు దేశం పార్టి నాయకుల ఎన్నిక కుట్రలు కుతంత్రాలు చేసిన జనము మా వెంటనే ఉన్నారని చెప్పారు. ముఖ్యంగా సోమవారము నిర్వహించిన గర్జన సభ మీకు మీ నాయకుకలు వనుకు పుట్టి ఉంటుందని చెప్పారు. మేము ప్రజలకు చేస్తున్న సంక్షేమ పలాలే మీకు మా ప్రభుత్వానికి శ్రీరామ రక్ష అన్నారు.

## నంద్యాలకు మహార్ధశ

### - ఔటర్‌రింగురోడ్డు మంజూరు
### రూ.138 కోట్లతో ప్రభుత్వ ఉత్తర్వులు జారీ




**నంద్యాల, డిసెంబరు 5, ప్రభాతవార్త:** నంద్యాల జిల్లా ఏర్పడిన తరువాత ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డికి నంద్యాల ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డి అనేక విన్నపాలు చేశారు. అందులో ఔటర్ రింగ్‌రోడ్డుకు నంద్యాల అభివృద్ధి చెందుతుందని ఎమ్మెల్యే కోరడంతో ఆ కోరిక మేరకు నంద్యాలకు ఔటర్‌రింగ్‌రోడ్డును మంజూరు చేస్తు ఉత్తర్వులు మెమో నం. 1853331/ఆర్‌డిబిఎన్/322/2022-ఆర్-111 మేరకు సోమవారం ఉత్తర్వులు రాష్ట్ర చీఫ్ టెక్నికల్ ఎగ్జామీనర్ కన్నెగంటి శేషుకుమార్ జారీచేశారు. ఈనకలును రాష్ట్ర అర్‌అండ్‌బి చీఫ్ ఇంజనీర్ జాతీయ రహదారుల అధికారులు వెంటనే అమలుచేయాలని సూచించారు. ఇంజనీరింగ్ అధికారులు జాతీయ రహదారికి అనుసంధానం చేస్తు ఈరోడ్డు నిర్మాణం రూ.138 కోట్లతో ఔటర్ రింగురోడ్డు సౌకర్యం కల్పించింది. ఈనూతన రోడ్డు నిర్మాణం నంద్యాల పరిసర ప్రాంతాల్లో జాతీయ రహదారి 167కె నంద్యాల మండలం కొత్తపల్లె గ్రామం నుంచి జాతీయ రహదారి 40లో ఉన్న నంద్యాల మండలం వెంకటేశ్వరపురం గ్రామం వద్ద కలిపేందుకు ఈరహదారిని ఏర్పాటుచేశారు. 2022-23 సంవత్సరంలో ఈఔటర్‌రింగురోడ్డు ప్రారంభించాలని అదేశాలు జారీచేశారు. సంబంధిత అర్‌అండ్‌బి సంబంధిత ఇంజనీర్లు సమగ్ర సర్వే నిర్వహించి పనులు ప్రారంభించాలని ఆ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

## డిగ్రీలో అడ్మిషన్లకు 7వ తేది అఖరు
## - ప్రభుత్వ ఉత్తర్వులు

**నంద్యాల విద్య, డిసెంబరు 5, ప్రభాతవార్త:** డిగ్రీలో 2022-23 విద్యాసంవత్సరానికి గాను స్పాట్ అడ్మిషన్లు పొందడానికి ఈనెల 5,6,7 తేదిల్లో వివిధ కోర్సుల్లో చేరడానికి ప్రభుత్వం అనుమతించిందని రామకృష్ణ డిగ్రీ కళాశాలల చైర్మన్ డా.రామకృష్ణారెడ్డి తెలిపారు. అర్హులైన విద్యార్థులు ప్రిన్సిపాల్‌ను సంప్రదించి స్పాట్ అడ్మిషన్స్ పొందవచ్చున్నారు. ప్రభుత్వానికి చెల్లించాల్సిన రూ.400 ఫీజుతో పాటు ఇంటర్ పాసు సర్టిఫికెట్, స్టడి, క్యాస్ట్ సర్టిఫికెట్‌లు అర్హులైన వారు ఈడబ్ల్యుఎస్ సర్టిఫికెట్ తీసుకొని రావలెను. ఈతేదిల్లో స్పాట్ అడ్మిషన్లు పొందలేని వారు అపరాద రుసుం కింద అదనంగా రూ.100లు చెల్లించి డిసెంబరు 8,9 తేదిల్లో స్పాట్ అడ్మిషన్లు పొందవచ్చుని కళాశాల డైరెక్టర్ జి హేమంత్‌రెడ్డి, ప్రిన్సిపాల్ కెబివి సుబ్బయ్యలు తెలిపారు. ఎంబిఎ, ఎంసిఎ అడ్మిషన్లు సైతం మేనేజ్‌మెంటు కోటా కింద 2022-23 సంవత్సరానికి ఈనెల 8వ తేది అఖరుతేదిగా ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసిందని అర్హులైన వారు స్పాట్, మరియు క్యాట్-బి రిజిస్ట్రేషన్ కింద ఈనెల 12వ తేది వరకు అపరాధ రుసుంతో ధరఖాస్తు చేసుకోవచ్చన ఐసెట్ నిర్వాహకులు తెలిపారు.

## పాలుచ్చే అవును వదిలి దున్నపోతును
## తెచ్చుకోన్నాము - మాజీ ఎమ్మెల్యే బివి


కాలనీ సమస్యలును చూపుత్నుమాజీ ఎమ్మెల్యే బివి

**ఎమ్మిగనూరు. డిసెంబర్05 ప్రభాతవార్త:** రాష్ట్రంలో పాలుచ్చే ఆవును వదిలి దున్నపోతును తెచ్చుకోన్నామని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ బివి జయనాగేశ్వర రెడ్డిలు అన్నారు. సోమవారం జాతీయ టీడిపి అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ఇదేం ఖర్మ కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని 6వవార్డు నందు 2వరోజు టీడిపి నాయకులు, కార్యకర్తలుతో జెండావిష్కరణ చేసి టీడిపి వ్యవస్థాకులు క్రీశే ఎన్‌టీఆర్, క్రీశే మాజీ మంత్రి బివి మోహన్‌రెడ్డిల చిత్రపటాలకు పూలామాలలు వేసి నివాళి అర్పించారు. ఈసందర్బంగా మాజీ ఎమ్మెల్యే డాక్టర్ బివి జయనాగేశ్వరరెడ్డి మాట్లాడుతూ ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన హామిలు అమలు చేయకుండా అధికార వైసిపి పార్టీ ప్రభుత్వం హాయంలో బాధించే అంశాలను అడిగి తెలుసుకోని 9261292612 ఫోన్ మెబైల్ నుండి మిస్డ్ కాల్ ఇప్పిస్తున్న బివి జయనాగేశ్వరరెడ్డి . ఈకార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గోన్నారు.

## ప్రతి ఉద్యోగికి బదిలీ తప్పనిసరి

### - ఆదోని విద్యుత్ ఏపి పురుషోత్తం

**ఆస్పరి, డిసెంబరు 5, ప్రభాతవార్త :** ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి బదిలీ తప్పనిసరి అని ఆదోని డివిజన్ విద్యుత్ శాఖ ఏడి పురుషోత్తం పేర్కొన్నారు. సోమవారం స్థానిక విద్యుత్ సబ్‌స్టేషన్ ఆవరణలో బదిలీపై వెళ్లిన ఏఈ బాబా ఆజాద్, ఇటీవలే ఇంచార్జ్ ఏఈగా భాద్యతలు తీసుకున్న మల్లికార్జునకి సన్మాన సభ నిర్వహించారు. ముందుగా ఇంచార్జ్ ఏఈ మల్లికార్జున, వివిధ గ్రామాల లైన్‌మెన్, విద్యుత్ కాంట్రాక్ట్ సిబ్బంది, ప్రజా ప్రతినిధులు, గ్రామస్తులు ఏఈ బాబా ఆజాద్‌ను ఘనంగా శాలువా, పూలమాలలతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆదోని ఏడి పురుషోత్తం మాట్లాడుతూ విద్యుత్ శాఖలో ఉద్యోగం కత్తిమీద సాములాంటిదని, ఇతర శాఖల అధికారుల మాదిరి సమయానికి వచ్చి వెళ్లడానికి ఉండదని, ఏ సమయంలో ఎలాంటి విపత్తు ఎదురవుతుందో ఎవ్వరికీ తెలీయదన్నారు. రైతులకు వ్యవసాయపరంగా అన్ని వేళలా విద్యుత్ సరఫరా చేసి వారి మన్ననలను పొందిన వ్యక్తి బాబా ఆజాద్ అన్నారు. నిత్యం ప్రజలకు, సిబ్బందికి అందుబాటులో ఉండి విద్యుత్ బిల్లులు చెల్లింపులో ప్రత్యేక చొరవ చూపారన్నారు. ఈ కార్యక్రమంలో లైన్‌ఇన్‌స్పెక్టర్ చిన్నయ్య, భాస్కర్, వివిధ గ్రామాల లైన్‌మెన్‌లు, ఎలక్ట్రికల్ సిబ్బంది పాల్గొన్నారు.


ఏఈని సన్మానిస్తున్న ఆదోని డివిజన్ ఏడి పురుషోత్తం, సిబ్బంది